# Madanapalle Institute of Technology & Science, Madanapalle

## NSS Cell

## Mega Vaccination Drive from 16th to 20th September 2021

NSS cell, Madanapalle Institute of Technology & Science has organized Mega Vaccination Drive from 16th to 20th September 2021 at MITS campus in association with Primary Health Centre, Kurabalakota. 30 (NSS Volunteers, NCC Cadets and Staff) were participated in the above event and more than 500 students and staff were vaccinated during drive. Dr. C Yuvaraj, Principal, Mr. Ravi, Management Representative, Mr. Stanley Johns, Special Officer, Mr. Krishnamohan, Tahsildar, Mr. Dileep, MPDO, Mr. Prasad, PS, Mr. B Anji Kumar, VRO, Mr. P Rajesh, NSS program officer and Medical staff were attended as to this event.

Some of photos and news clippings of program are furnished below.






ITUTE OF TECHNOL
UGC - AUTONOMOU
Cell - M



## మిట్స్‌లో మెగా వ్యాక్సినేషన్

కురబలకోట, సెప్టెంబర్ 16: అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. అలాగే ఎంపీడీవో దిలీప్‌కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యువరాజ్, తహసీల్దార్ కృష్ణమోహన్, కార్యదర్శి ప్రతాప్, వీఆర్వో అంజికుమార్ పాల్గొన్నారు.

**కోవిడ్ 19 మెగా వాక్సినేషన్ కార్యక్రమం**



కురబలకోట, సెప్టెంబర్ 16

మండలంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళశాలలో గురువారం మెగా వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమములో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు వాక్సినేషన్ వేశారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మెగా వాక్సినేషన్ కార్యక్రమం ను కళాశాల ప్రాంగణం లో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, ఎంతో మంది తమ కలశాల విద్యార్థులు వాక్సినేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ స్టాన్లీ జోన్స్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ కార్యక్రమం ను తమ కలశాల లో నిర్వహించినందుకు పంచాయితీ సెక్రటరీ ప్రసాద్, వి.ఆర్.ఓ అంజి కుమార్ ఇతర సిబ్బందికి కృతతలు తెలియజేసారు.

# అంగళ్లులో మెగా వ్యాక్సినేషన్

**కురబలకోట, సెప్టెంబర్16 (ప్రభన్యూస్)**: అంగళ్లుసమీపంలోగల మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో కొవిడ్ మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమంను నిర్వహించారు. కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు వాక్సినేషన్ వేశారు. ఈ మెగా వాక్సినేషన్ కార్యక్రమంను కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, ఎంతో మంది తమ కలశాల ద్యార్థులు వాక్సినేషన్‌ను సద్వినియోగం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు.



వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

## వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలి



కురబలకోట: వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న స్టాన్లీ జోన్స్

**కురబలకోట** : కరోనాను తరిమి కొట్టడానికి వ్యాక్సినేషనే శరణ్యమని మూడు మండలాల వ్యాక్సినేషన్ స్పెషలాఫీసర్, ఆర్అండ్‌బీ ఈఈ స్టాన్లీ జోన్స్ అన్నారు. గురువారం ఆయన వివిధ కళాశాలల్లో జరిగిన వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్‌ను పర్యవేక్షించారు. మిట్స్ ప్రిన్సిపల్ యువరాజ్. తులసీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్‌లో కోవిడ్-19 మెగా వ్యాక్సిన్‌కు విశేష స్పందన



**విశాలాంధ్ర - కురబలకోట** : అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కోవిడ్ 19 మెగా వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించినారు.ఈ కార్యక్ర మములో కళాశాల అధ్యాపకులకు మరియు విద్యార్థులకు వాక్సినేషన్ వేశారు.కేంద్ర ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మెగా వాక్సినేషన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని,ఎంతో మంది తమ కలశాల విద్యార్థులు వాక్సినేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ కార్యక్రమాన్ని తమ కళాశాలలో నిర్వహించినందుకు ప్రభుత్వ సిబ్బంది కురబలకోట తహసీల్దార్, ఎంపిడిఓ, కోవిడ్ మెడికల్ ఆఫీసర్,పంచాయితీ సెక్రటరీ మరియు వి.ఆర్.ఓకి కృతతలు తెలియజేశారు.

# వ్యాక్సినేషన్ లో రాష్ట్రం అరుదైన రికార్డు..!!

# స్పెషలాఫీసర్ స్టాన్లీ జోన్స్



కురబలకోట, సెప్టెంబర్ 16, కరోనా వ్యాక్సినేషన్‌లో ఏపీ మరో మైలురాయి దాటిందని నియోజక వర్గంలోని మూడు మండ లాల వ్యాక్సినేషన్ స్పెషలా ఫీసర్, ఆర్ అండ్ బి ఈఈ స్టాన్లీ జోన్స్ అన్నారు. గురువారం ఆయన మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో వ్యాక్సినేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాక్సిన్ ను స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియలు విజయవంతమయ్యాయన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లతో ఎక్కువ మందికి వేగంగా వ్యాక్సిన్ ఇచ్చేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. వ్యాక్సినేషన్‌లో 3.5 కోట్ల మైలురాయిని ఏపీ దాటి అరుదైన రికార్డు సాధించిందన్నారు. రాష్ట్ర జనాభా 6 కోట్లకు పైగా ఉంటే అందులో సగానికిపైగా వ్యాక్సినేషన్ పూర్తి చేసి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. అంతేగాకుండా కోటి మందికి పైగా రెండు డో సులు పూర్తి చేసిన ఘనత కూడా రాష్ట్ర రికార్డే నన్నారు. కేంద్రం నుంచి వ్యాక్సిన్ డోసులు ఎక్కువగా వస్తే రెండు నెలల్లోనే మొత్తం వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని వైద్య ఆరోగ్య శాఖ కూడా స్పష్టం చేసిందన్నారు. ఇదే స్పూర్తి తో వ్యాక్సిన్ కొనసాగించాలన్నారు. మరింత వేగవంతంగా నిర్వహించాలన్నారు. కరోనాను తరిమి కొట్టాలన్నారు. ఇప్పటికే కరోనా ప్రభావం తగ్గుతోందన్నారు. మిట్స్ ప్రిన్సిపాల్ యువరాజ్, పీ ఆర్ ఓ మారుతీ ప్రసాద్, వీఆర్వో అంజికుమార్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

Report by

P Rjt

Pujari Rajesh

NSS Program Officer

MITS, Madanapalle

Principal and Chairman NSS
Madanapalli Institute of Technology & Science
Madanapalle-517 325

NSS Programme Officer
Madanapalli Institute of Technology & Science
Madanapalle-517 325

PRINCIPAL
Madanapalle Institute of Technology & Science
PO Box NO 14, Kadiri Road, Angallu
MADANAPALLE 517 325 A P